

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండుగ

కామెడీ క్లబ్ కథలు మల్లాది వెంకట కృష్ణమూర్తి

### కోర్టు సంభాషణలు

సినిమాలో కోర్టు సీనులు గుర్తున్నాయా? చాలాసార్లు సమాధానాలు సులువుగా ఉన్నా అడగాలి కాబట్టి ప్రశ్న అడుగుతారు. అలాంటి ప్రశ్నలు, జవాబులూ ఒక్కోసారి అమితమైన నవ్వు తెప్పిస్తాయి. మచ్చుకి కొన్ని చూడండి..

ప్రశ్న: నీ పుట్టినతేది?

**జవాబు:** మే 16

ప్రశ్న: ఏ సంవత్సరం?

**జవాబు:** ప్రతీ సంవత్సరం

ప్రశ్న: నీకు నిజంగా మతి మరుపు ఉందంటావ్?

**జవాబు:** అవును

ప్రశ్న: ఉదాహరణగా నీవు మరిచిపోయిన కొన్ని విషయాలు చెప్పు

**జవాబు:** నిన్న లెటర్ పోస్ట్‌చేయడం, ఇవాళ అండర్‌వేర్ వేసుకోవడం

ప్రశ్న: మీ ఇంట్లో మీతో ఉండే అబ్బాయి వయసెంత?

**జవాబు:** 36

ప్రశ్న: ఎన్నాళ్ళుగా మీతో ఉంటున్నాడు?

**జవాబు:** నలభై అయిదేళ్ళుగా

ప్రశ్న: డాక్టర్..ఓ మనిషి నిద్రలో మరణిస్తే ఆ సంగతి అతనికెప్పుడు తెలుస్తుంది?

**జవాబు:** మర్నాడు ఉదయం నిద్రలేచాక తెలుసుకుంటాడది..

ప్రశ్న: యుద్ధంలో మరణించింది మీరా మీ చిన్న తమ్ముడా?

**జవాబు:** మా చిన్న తమ్ముడు.

ప్రశ్న: నువ్వు సూపర్ మార్కెట్ ముందునించి వెళ్ళేదాకా అక్కడే వున్నావు. అది నిజమేనా?

**జవాబు:** అవును

ప్రశ్న: తర్వాత అతను నిన్ను చంపాడా?

ప్రశ్న: ఇది నీ ఫోటో నేనా?

**జవాబు:** అవును

ప్రశ్న: దీన్ని తీసినప్పుడు నువ్వు అక్కడే ఉన్నావా?



ప్రశ్న: ఆమెకి పిల్లలున్నారా?

**జవాబు:** ముగ్గురు

ప్రశ్న: కొడుకులెంతమంది?

**జవాబు:** కొడుకులు లేరామెకి.

ప్రశ్న: కూతుళ్ళెంతమంది?

ప్రశ్న: మెట్లు బేస్‌మెంట్ లోకి వెళతాయా?

**జవాబు:** అవును

ప్రశ్న: అందులోంచి అవి పైకి వస్తాయా?

ప్రశ్న: మొదటి వివాహం ఎందువల్ల ఖరైంది?

**జవాబు:** చావు వల్ల

ప్రశ్న: ఎవరి చావు వల్ల?

ప్రశ్న: మీరు యూరప్‌కి ఎందుకెళ్ళారు?

జవాబు: హనీమూన్‌కి

ప్రశ్న: మీ వెంట ఎవరు వచ్చారు?

***

## మందుభాగ్యం..!

యర్రంశెట్టి శాయి



**ఓ మందేశ్వరరావు** బాగా మందు కొట్టేసి అర్థరాత్రి ఓ ఇంటికెళ్ళి తలుపులు బాదేశాడు.

ఇంటాయన బయటకొచ్చి "ఏమిటి?" అన్నాడు కోపంగా.

"కోప్పడకండి. అర్జంటుగా శంకర్రావు గారింటికెళ్ళాలి! కొంచెం ఇల్లెక్కడో చెప్తారా?" అన్నాడతను తూలుతూ.

ఇంటాయన ఆశ్చర్యపోయాడు.

"అదేమిటయ్యా! నువ్వేగా శంకర్రావువి?"

" ఆ సంగతి నాకూ తెలుసులేవయ్యా! నే అడిగేది అతనిల్లు ఎక్కడా అని!"

విసుక్కున్నాడు శంకర్రావు.

***

**ఓ తాగుబోతు** గుండెనొప్పితో డాక్టర్ దగ్గరకు పరిగెట్టాడు.

ఇంజక్షనిచ్చి అతనికి 'నీతి' కథ చెప్పాలనుకున్నాడు డాక్టరు.

"ఇలా తాగడం ఎంత ప్రమాదకరమో మీకు తెలీదు. మీ శరీరం చాలా నెమ్మదిగా విషమయం చేసుకుంటున్నారన్నమాట మీ చేతుల్తోనే" అన్నాడు.

"ఫరవాలేదు లెండి! తొందరగా చేసుకోవడం నాకూ ఇష్టం లేదు!" అన్నాడు తాగుబోతు.

***

**ఇద్దరు తాగుబోతులు** ఒక తుపాకీ తీసుకుని చెట్టుమీద వాలిన ఓ పిట్టని కాల్చడానికికెళ్ళారు. అందులో ఒకడు తుపాకీ పిట్టకు గురిపెట్టాడు.

"లాభంలేదు.. పిట్టను కాల్చలేవు.." అన్నాడు రెండోవాడు.

"ఎందుకని?" అడిగాడు మొదటివాడు కోపంగా.

"తుపాకీలో గుళ్ళు లేవు కదా?"

" ఆ సంగతి పిట్టకేం తెలుస్తోందోయ్ వెర్రి మొఖమా?" నవ్వుతూ అని తుపాకీ పేల్చాడు మొదటి వాడు.

***

**ఓ తాగుబోతు** అర్థరాత్రి ఓ వీధిదీపం కింద ఏదో వస్తువు కోసం వెతుకుతున్నట్లు కనిపించాడు.

"ఏమిటి వెతుకుతున్నావ్!" జాలిపడి అడిగాడో దారిన పోయే దానయ్య.

"నా పర్సుపోయింది.." అన్నాడు తాగుబోతు విచారంగా.

"ఎక్కడ?"

"వెనుక వీధిలో.."

దానయ్య ఆశ్చర్యపోయాడు.

"మరి ఇక్కడ వెతుకుతావేం?"

" ఆ వీధిలో లైట్లు లేవోయ్ పిచ్చినాయనా..చీకటిగా ఉంది" జాలిగా నవ్వి మళ్ళీ వెతకసాగాడు. ***



**తాగుబోతు** విచారంగా బార్‌లో కూర్చుని ఓ కాగితం మీద లెక్కలు వేసుకుంటున్నాడు.

"ఏమిటి బిల్లుకి డబ్బు తక్కువైందా?" ధైర్యం చెబుదామని అడిగాడు మేనేజరు.

"అబ్బే అదికాదు! మా ఆవిడ గురించి ఆలోచిస్తున్నాను!" అన్నాడు తాగుబోతు.

"మీరు తాగి ఇంటికెళితే కేకలేస్తుందనా?" జాలిగా అడిగాడు మేనేజరు.

"అబ్బే అదికాదు. నిన్న మా ఆవిడ ప్రతిజ్ఞ చేసింది. నేను తాగడం మానే వరకూ తను పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టదట.." దిగులుగా అన్నాడు తాగుబోతు.

"అరే! పెద్ద చిక్కొచ్చి పడిందే" అన్నాడు మేనేజర్.

"డాక్టర్ నడిగితే ఆవిడలా భోజనం చెయ్యకపోతే వారానికి నాలుక్కిలోల బరువు తగ్గిపోతుందని చెప్పాడు!"

'పాపం ఆవిడంటే మీకు ప్రాణమనుకుంటాను. మరి తాగుడు మానేద్దామనుకుంటున్నారా?" సానుభూతితో అన్నాడు మేనేజర్.

"మానేయడమా నాపిండాకూడా? మా ఆవిడ పీడ విరగడవ్వాలంటే పదిహేను వారాలు పడుతుందే అని ఛస్తున్నాను.."

***

# చొచొ

"ఒరే బుడుగూ..నన్నయ రాసిన కొన్ని కావ్యల పేర్లు చెప్పు.."

"తెలీదు సార్..ఆయన సెల్ నంబర్ ఉంటే ఇవ్వండి..కనుక్కుని చెబుతాను.."

***

"ఏమోయ్ సోమలింగం..నలభై రోజుల్లో తమిళం చదువుతున్నావేమిటీ?"

"తమిళంలో తిట్లు నేర్చుకుని మా ఆవిడని నోరారా తిడదామని.."

"ఆ పనేదో తెలుగులోనే చెయ్యొచ్చు కదా.."

"తనకి తెలుగొచ్చు..తమిళం రాదు.." అన్నాడు సోమలింగం ఆనందంగా.

***

"సార్.. మీరు  మా కంపెనీ ట్యూబ్ లైట్ కొంటే ప్రతిరోజూ దాన్ని చూడకుండా ఉండలేరు.."

"అంత బాగా వెలుగుతుందా?"

"కాదు సార్..ఎప్పుడెప్పుడు వెలుగుతుందా? అని.."

***

**అమెరికాలో** ఉన్న అల్లుడికి ఉత్తరం రాస్తున్నారు మామగారు. "ఏమండోయ్..మనవడు కోతిబొమ్మ కొనిపెట్టమని అదే పనిగా పేచీ పెడుతున్నాడని ఒక ముక్క రాసి పడేద్దురూ.." చెప్పింది భార్య.

దానికి మామగారు ఇలా రాశారు..

"**అల్లుడు** గారూ..మీ అబ్బాయి కోతిబొమ్మ కొనమని నిత్యం మా ప్రాణాలు తోడేస్తున్నాడు. కోతిబొమ్మ కొనమంటారా? మీరు వచ్చేవరకు ఆగమంటారా?"

***

" **మా మామయ్య** కప్పని మింగేశాడ్రా"

మరెలా డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళావా?"

"ఎలా తీసుకెళ్ళడం..!? అప్పటికే గెంతుకుంటూ చాలా దూరం పోయాడు.."

***

**ఒక గాడిద** మీద ఎక్కి ఫోటో తీయించుకున్న మనవడు ఫోటోని తాతకి చూపిస్తూ

"గాడిదమీద మనిషి టైటిల్ బాగుందా తాతయ్యా.."అని అడిగాడు.

"ఆఁ..బావుంది కానీ మరి నీ మీద ఎక్కి కూర్చున్నదెవరో కనిపించడం లేదేంటి?" అన్నాడు తాత.

***

"**నాయనమ్మా** ఈ రోజు స్కూల్లో వందమీటర్ల పరుగు పందెంలో పాల్గొంటున్నాను. నన్ను ఆశీర్వదించవూ!?" అడిగేడు మనవడు.

"కాస్త ముందు వెనక చూసుకుని నెమ్మదిగా పరుగెత్తు నాయనా.." అంది నాయనమ్మ.

***

